TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 272 | శుక్రవారం జూన్ 6 2025 | పబ్లిషర్ హైదరాబాద్



# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

- అదే మనలను కాపాడుతుంది
- పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన్5:
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.



## మొక్కలు నాటకపోతే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి: మంత్రి పొన్నం

హైదరాబాద్:
మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు.

## దయ్యాలు.. కోవర్టుల పంచాది పెండింగ్ !

### ఈ నెల 11 తర్వాతే.. ఆ ముగ్గురి ఇష్యూపై క్లారిటీ




- 10న అమెరికా నుంచి హైదరాబాద్‌కు కేటీఆర్
- 11న కేసీఆర్ ను విచారించనున్న కాళేశ్వరం కమిషన్
- నోటీసులపై ఫాంహౌస్ లో ప్రిపేర్ అవుతున్న కేసీఆర్
- జాగృతి విస్తరణ పనుల్లో ఎమ్మెల్సీ కవిత బిజీ
- కవితకు షోకాజ్ నోటీసులిస్తారంటూ మీడియాకు లీకులు

హైదరాబాద్:
రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన అన్నా చెల్లెళ్ల గొడవకు శుభం కార్డు పడేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీలో దయ్యాలున్నాయని, కేసీఆర్ దేవుడని ఎమ్మెల్సీ కవిత కామెంట్ చేసిన విషయం తెలిసిందే. మరుసటి రోజు కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీలో రేవంత్ రెడ్డి కోవర్టులున్నారంటూ వ్యాఖ్యానించారు. మరుసటి రోజు కేసీఆర్ అమెరికా వెళ్లిపోయారు.

2లో..

2లో




## విశాఖలో 14 ఏళ్ల బాలికకు.. కరోనా కొత్త వైరస్ ఒమిక్రాన్ ఎటాక్ అయ్యింది..!

కరోనా.. కరోనా.. చాలా మంది లైట్ తీసుకుంటున్నారు. కరోనా వస్తే ఏమౌతుందిలే.. ఇప్పటికే రెండు సార్లు చూశాం అంటున్నారు.



## ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన తెలంగాణ క్యాబినెట్

హైదరాబాద్:
సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ మంత్రివర్గం ఉద్యోగుల డిమాండ్లపై చర్చించింది. దాదాపు ఐదున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో.. ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక, డీఏ, ఆరోగ్య భద్రత పెండింగ్ బిల్లుల కార్యాచరణపై చర్చ జరిగింది. హ్యామ్ విధానంలో రోడ్ల ఆధునికీకరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీకి 12 ఎకరాలు కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మహిళా స్వయం సహాయక బృంద సభ్యుల ప్రమాద, లోన్ బీమా చెల్లింపునకు రూ.70 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.



## గంజాయి కేసులో ఎక్సైజ్ కానిస్టేబుల్ అరెస్ట్

రంగారెడ్డి:
గంజాయి కేసులో ఎక్సైజ్ కానిస్టేబుల్ గులం సుల్తాన్ అహ్మద్‌ను షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. షాద్ నగర్‌లో పోలీసులు తనిఖీల్లో గంజాయితో ఓ యువకుడు పట్టుబట్టాడు. అతని వద్ద నుంచి 1.5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.తనకు గంజాయి ఎక్సైజ్ కానిస్టేబుల్ ఇచ్చినట్టు ఆ యువకుడు తెలిపాడు. ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేసిన గంజాయిని ఆ యువకుడికి సుల్తాన్ ఇచ్చాడు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సుల్తాన్ అహ్మద్, యువకుడు అంజాద్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు.



## అల్వాల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టిన హైడ్రా

సికింద్రాబాద్:

2లో

## మంత్రి కొండా సురేఖకు అస్వస్థత



హైదరాబాద్:
తెలంగాణ మంత్రి కొండా సురేఖ అస్వస్థత గురయ్యారు. తెలంగాణ కేబినెట్ సమావేశానికి ముందు కొండా సురేఖ స్వల్ప అస్వస్థత కు గురయ్యారు.

2లో


## జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత



హైదరాబాద్:

## పెళ్లి బృందం కారును ఢీకొట్టిన డీసీఎం వాహనం..

### చిన్నారి మృతి, వరుడికి గాయాలు



కొండగట్టు:
జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద బుధవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి బృందం కారును డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 3 నెలల చిన్నారి రుద్ర మృతిచెందగా.. వరుడు సహా ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. బుధవారం రాత్రి నాందేడ్ నుంచి హుజూరాబాద్‌కు పెళ్లి బృందం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వరుడు గాయపడటంతో వివాహం ఆగిపోయింది. గాయపడిన వారు చికిత్స అనంతరం తిరిగి నాందేడ్ వెళ్లిపోయారు.

గాయపడిన వారు
మహేశ్ (వరుడు),వాగ్మేర సితాల్,వాగ్మేర మారుబాయి,వాగ్మేర దినేశ్,వాగ్మేర సోనాలి,డ్రైవర్ గణేశ్

## వియత్నాంలో విషాద ఘటన.. ఓవర్ స్పీడ్ తో గోడను ఢీ కొట్టిన బైక్.. తెలంగాణ విద్యార్థి స్పాట్ డెడ్



కాగజ్‌నగర్:
వియత్నాంలో జరిగిన బైక్ ప్రమాదంలో తెలంగాణ విద్యార్థి మృతి చెందిన ఘటన విషాదం నింపింది. బైక్ పై వేగంగా వెళ్తూ గోడని ఢీకొట్టి స్పాట్ లోనే చనిపోయాడు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి వియత్నాంలో దుర్మరణం పాలయ్యాడు. కాగజ్ నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో క్లాత్ బిజినెస్ చేస్తున్న అర్షిద్ అర్జున్-ప్రతిమ దంపతులకు కొడుకు అర్షిద్ అక్షిత్ వియత్నాంలో ఎంబీబీఎస్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. వియత్నాంలోని కాంతో సిటీలో చదువుతున్న అర్షిద్ అక్షిత్ బుధవారం పొద్దుపొద్దున్నే 6 గంటల సమయంలో ఫ్రెండ్ తో కలిసి బైక్ పై వెళుతున్నాడు. అతి వేగంతో బైక్ డ్రైవ్ చేయడంతో టర్నింగ్ దగ్గర బైక్ కంట్రోల్ కాక రోడ్డు పక్కనే ఉన్న ఇంటి గోడను ఢీ కొట్టాడు. అంత వేగంగా వెళ్లి గోడను ఢీ కొట్టడంతో అక్షిత్ స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఆ బైక్ ప్రమాద దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

# సంపాదకీయం

## కొరియా నేతకు పెను సవాళ్లు



ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై నియంతృత్వం ప్రతిష్ఠించటానికి ప్రయత్నించిన మితవాద పక్ష నాయకుడు, మాజీ అధ్యక్షుడు యూన్ సెక్-యోల్‌కు దక్షిణ కొరియా ప్రజానీకం తగిన బుద్ధి చెప్పారు. భవిష్యత్తులో ఏ నాయకుడూ నియంత పోకడలకు పోకుండా మంగళవారం జరిగిన ఎన్నికల్లో గట్టి గుణపాఠం నేర్పారు. ఇటీవలి దశాబ్దాల్లో కనీవినీ ఎరుగని భారీ మెజారిటీ కట్టబెట్టి మధ్యేవాద వామపక్షమైన డెమాక్రటిక్ పార్టీని అందలం ఎక్కించారు. ఆ పార్టీ అభ్యర్థి లీ జే మ్యూంగ్ బుధవారం అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక చెప్పినట్టు దక్షిణ కొరియా ఆర్థికంగా గడ్డుస్థితిలో వుంది. ఇందుకు యోల్ అస్తవ్యస్త పాలన కారణం. దీన్ని కప్పిపుచ్చుకోవటానికే ఆయన నిరుడు డిసెంబర్‌లో ఒక చీకటిరాత్రిలో ఆత్యయిక స్థితిని ప్రకటించి, సైనిక పాలన విధించారు. తనకెదురులేకుండా చేసుకోవటానికి మ్యూంగ్‌పై ముందే దేశద్రోహంతోసహా రకరకాల ఆరోపణ లతో కేసులు రూపొందించారు. కానీ ఆ నిశిరాత్రి వేళే దేశమంతా రోడ్లపైకి రావటంతో ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. రాత్రికి రాత్రి విధించిన సైనిక పాలనను తెల్లారుజాముకే తొలగించక తప్పలేదు. ఆ ప్రహసనానికి తెగించకపోతే యోల్ 2027 వరకూ అధికారం చలాయించేవారు. యోల్ తన చేష్టలకు చెప్పిన కారణాలు చిత్రమైనవి. పొరుగునున్న శత్రుదేశం ఉత్తరకొరియాకు చెందిన కమ్యూనిస్టు పాలకులతో విపక్షాలు కుమ్మక్కయి, దేశాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే ఆయన్ను, ఆ పార్టీనీ మెజారిటీ జనం కొత్త అధ్యక్షుడు మ్యూంగ్ ముందున్న సవాళ్లు తక్కువేమీ కాదు. అంతర్గతంగా దేశం కుడి, ఎడమలుగా చీలిపోవటం, ఆర్థికవ్యవస్థ కుంగుబాటులో ఉండటం, జనాభాలో యువత శాతమే తక్కువనుకుంటే వారికి కూడా ఉపాధి కల్పించే స్థితి లేకపోవటం వంటివి ఆయన దక్షతను పరీక్షించబోతున్నాయి. మరోపక్క అంతర్జాతీయంగా పరిస్థితులు తారుమారయ్యాయి. దక్షిణ కొరియాకు ఆది నుంచీ అన్నివిధాలా బాసటగా వున్న ఏకైక దేశం అమెరికా. కానీ మ్యూంగ్ ఆ మధ్య చెప్పినట్టు అక్కడ మొన్న జనవరిలో డోనాల్డ్ ట్రంప్ పీఠం ఎక్కాక అంతర్జాతీయంగా 'ఆటవిక పాలన' నడుస్తోంది. స్వపర భేదం లేకుండా అందరిపైనా సుంకాల భారం మోపేందుకు ఆయన తహతహ లాడుతున్నారు. తమ సైన్యం రక్షణ కోరుకునే దేశాలు అందుకు భారీయెత్తున డబ్బు చెల్లించాలంటున్నారు. దక్షిణ కొరియాలో అమెరికా సైన్యం గణనీయంగానే ఉంది. అంతమాత్రాన మ్యూంగ్ ఆ దేశానికి దాసోహం అనే స్థితి ఉండకపోవచ్చు. అలాగే గతాన్ని మరిచి జపాన్‌తో సాన్నిహిత్యం పాటించాలన్న అమెరికా సలహాను యోల్ శిరసా వహించిన మాదిరిగా మ్యూంగ్ అంగీకరించక పోవచ్చు. డెమాక్రటిక్ పార్టీ మొదటి నుంచీ జపాన్ తన తప్పులు అంగీకరించి వలసపాలనలో కొరియా వాసులపై సాగించిన దుష్కృత్యాలకు క్షమాపణ చెప్పాలని, అందుకు మూల్యం చెల్లించా లని డిమాండు చేస్తోంది. ఆర్థికవ్యవస్థ బాగుకు చైనా సహాయం స్వీకరించాలని మ్యూంగ్ అనుకుంటున్నా అమెరికాతో స్నేహానికి అది అవరోధం అవుతుంది. మితవాదులు మొదటి నుంచీ దీన్నే ప్రచారం చేస్తూ వచ్చారు. ప్రాంతీయ భద్రతలో భాగంగా అమెరికా, జపాన్‌లతో సాన్నిహిత్యం కొనసాగుతుందని డెమాక్రటిక్ పార్టీ ఆ మధ్య ప్రకటించింది. చైనా, ఉత్తర కొరియాలతో వచ్చిన విభేదాల పరిష్కారానికి కృషి చేస్తానని మ్యూంగ్ తాజాగా తెలిపారు. కానీ ఆచరణలో అదెంత వరకూ సాధ్యమన్నది చూడాల్సి ఉంది. మొత్తానికి గత అధ్యక్షులెవరికీ లేనంత బలం ఆయనకు సమకూడింది. చట్టసభలో సైతం ఆయన పార్టీదే పైచేయి. దీన్ని ఆయన ఎలా ఉపయోగిస్తారన్నదే అందరిలోనూ ఉన్న సంశయం. ఎందుకంటే ఇంతవరకూ కొత్త అధ్యక్షుడు రాగానే గత అధ్యక్షుడిపై రకరకాల ఆరోపణలతో కేసులు పెట్టడం రివాజుగా మారింది. అయితే దేశాన్ని నియంతృత్వంలోకి నెట్టాలని చూసి యోల్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. ఆయనకు గుదిబండగా మారటానికి ఆ కేసు ఒక్కటీ చాలు. 'యుద్ధంలో విజయం సాధించటం చాలా ముఖ్యమే. కానీ అసలు యుద్ధం లేకుండానే విజయం సాధించటం అంతకన్నా ఎన్నో రెట్లు కీలకమైనది' అని మ్యూంగ్ ఇటీవల ప్రకటించారు. చైనా, ఉత్తర కొరియాల విషయంలో దీన్ని ప్రయోగించే అవకాశం ఎటూ ఉంది. కానీ అంతర్గత వ్యవహారాల్లో కూడా ఈ నీతి పాటిస్తారా? దేశంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూసేది దాని గురించే! ఎందుకంటే గతంలో జాతీయవాదం పేరిట యోల్ విద్వేషాలు రెచ్చగొట్టారు. ఉత్తర కొరియాతో ఏదో ప్రమాదం ముంచుకొస్తున్నదన్న అభిప్రాయం కలగజేశారు. దానికితోడు ఫెమినిస్టులపై ఆయన ద్వేషం అవధులు దాటింది. దేశ ఆర్థికవ్యవస్థ పతనానికి కూడా వారే కారకులన్న స్థాయిలో యోల్ ప్రచారం చేశారు. అదెంతగా పనిచేసిందంటే ఆ విషయంలో ఏం మాట్లాడితే ఏమవుతుందోనన్న భయంతో డెమాక్రటిక్ పార్టీ మౌనం వహించింది. కానీ దేశంలో హింసాత్మక ఘటనల్లో అత్యధిక బాధితులు మహిళలు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, వివక్ష ఏమేరకు తగ్గినా వారు సంతోషిస్తారు. యువతకు ఉపాధి, పడిపోయిన జననాల రేటును పట్టా లెక్కించటం కూడా పరిష్కరించాల్సిన సమస్యలే. ఇక పింఛన్లు తీసుకునేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. 80,000 కోట్ల డాలర్ల పింఛన్ నిధి క్రమేపీ ఆవిరవుతున్న దశలో ఉత్పాదకత పెంచి ఖజానా కళకళ లాడేలా చేయటం ఎలా అన్నది అంతుబట్టడం లేదు. ముందు సుస్థిరత సాధించి, ఈ సమస్యలపై దృష్టి సారిస్తే తప్ప మ్యూంగ్ తనకొచ్చిన జనాదరణను నిలబెట్టుకోవటం అంత సులభమేమీ కాదు!

## అల్వాల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి
నగరంలోని అల్వాల్ పరిధి చినరాయుని చెరువులో ఆక్రమణల కూల్చివేతలను చేపట్టారు. అక్రమంగా నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది నేలమట్టం చేశారు. ఇటీవల ఇక్కడి ఎఫ్‌టీఎల్ పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో స్పందించిన అధికారులు గురువారం 3 భవన నిర్మాణాలను కూల్చివేశారు. నిర్మాణదారులు, హైడ్రా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది.

## జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత

మొదటిపేజీ తరువాయి
జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు.

## మంత్రి కొండా సురేఖకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి
సెక్రటరియేట్‌లోని కేబినెట్ హాలులో ఆమె కళ్లు తిరిగి కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన సెక్రటరియేట్ సిబ్బంది.. వెంటనే పరిశీలించి వైద్యం అందించారు. అయితే ఆమె లోబీపీ వల్ల పడిపోయినట్లు నిర్ధారించిన వైద్యులు ఆమెకు చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు స్పష్టం చేశారు. కాగా, ఈరోజు(గురువారం) మధ్యాహ్నం ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం ప్రారంభం కానుంది. రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటలపై చర్చతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై సమీక్షించనున్నారు. కాళేశ్వరంపై విజిలెన్స్ రిపోర్ట్, ఎన్‌డీఏ నివేదికపై చర్చించనున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చతో పాటు.. వేములవాడలో కోడెలు మృతిపై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

## దయ్యాలు.. కోవర్టుల పంచాది పెండింగ్ !

మొదటిపేజీ తరువాయి
తర్వాత ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కేటీఆర్, హరీశ్ రావు టార్గెట్ గా అనేక అంశాలను ప్రస్తావించారు. అంతటితో ఆగక ట్విట్టర్ లో పోస్టులు పెట్టడం కాదు రోడ్డుపైకి వచ్చి పోరాటాలు చేయాలంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి కామెంట్లు చేశారు.

కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంపై ఫైర్ అయ్యారు. ఊరూరా ఆందోళనలు జరగాల్సిన సందర్భాన్నీ పక్కన పెట్టారంటూ విమర్శలు చేశారు. ఆ తర్వాత సింగరేణి జాగృతి పేరుతో కమిటీ వేశారు. అనుబంధ సంఘాలకు కన్వీనర్లను నియమిస్తూ తన సొంత సంస్థను బలోపేతం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నిన్న ఇందిరా పార్కు వద్ద భారత జాగృతి ఆధ్వర్యంలో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు.

**బీఆర్ఎస్ నేతలు దూరం**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలు మాత్రమే ఈ ఆందోళనలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు కవిత శిబిరంలోకి వెళ్లకుండా కట్టడి చేస్తున్నారా.. అన్న టాక్ కూడా వచ్చింది. కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై ధర్నా జరుగుతోందని, కనీసం కాజ్ కోసమైనా వెళ్లాల్సిందనే వాదన కూడా ఉంది. ఏది ఏమైనా బీఆర్ఎస్‌లో నిశ్శబ్ద వాతావరణం రాజ్యమేలుతోంది.

**కవితపై సోషల్ వార్**

ఎమ్మెల్సీ కవితపై సోషల్ మీడియాలో వార్ కొనసాగుతోంది. పార్టీకి, కేటీఆర్‌కు సపోర్టుగా నిలిచే సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి ఆమె మీద పరోక్షంగా దాడి జరుగుతూనే ఉంది. కొందరు నేతలు కవితను విమర్శించడమే పనిగా పోస్టులు పెడుతున్నారు. మొన్నటి వరకు కవితను వెన్నంటి ఉన్న వారు కూడా ఏకంగా వ్యతిరేక పోస్టులు పెడుతుండటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. నెటిజన్లను ఆందోళనకు గురి చేస్తోంది.

## విశాఖలో 14 ఏళ్ల బాలికకు.. కరోనా కొత్త వైరస్ ఒమిక్రాన్ ఎటాక్ అయ్యింది..!

మొదటిపేజీ తరువాయి
పరిస్థితి అంత ఈజీగా.. లైట్ తీసుకునే విధంగా ఏమీ లేదని.. దేశ వ్యాప్తంగా నమోదు అవుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. 2025, జూన్ 5వ తేదీ నాటికి దేశంలో 5 వేల కేసులు నమోదు అయితే.. అందులో వెయ్యి 200 వందల కేసులు.. జూన్ 4వ తేదీ ఒక్క రోజే నమోదు అయ్యాయి. ఈ డేటా అంతా ఇలా ఉంటే.. ఏపీ రాష్ట్రం విశాఖపట్నంలో నమోదైన కరోనా కేసు కలకలం రేపుతోంది.

విశాఖపట్నంకు చెందిన 14 ఏళ్ల బాలికకు కరోనా ఎటాక్ అయ్యింది. ఇది కొత్త వైరస్ అయిన ఒమిక్రాన్ వేరియంట్ అని నిర్ధారించారు డాక్టర్లు. బాలికను కేజీహెచ్ ఆస్పత్రిలోని ప్రత్యేక వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఒమిక్రాన్ వేరియంట్ కరోనా వైరస్ కింద మూడు కేసులు వచ్చాయని కూడా కేజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ శివానంద ప్రకటించారు. విశాఖపట్నంలో 14 ఏళ్ల బాలికకు కరోనా ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ ఎటాక్ కావటం.. ఇప్పటికే మూడు కేసులు నమోదు కావటం కలకలం రేపుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని.. జలుబు, దగ్గు, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు విశాఖపట్నం డాక్టర్లు. కరోనా అనుమానం ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని.. ఇంట్లో ఉండే ట్యాబ్లెట్లు తీసుకోవద్దని.. మెడికల్ షాపు వాళ్లు ఇచ్చే మందులతో తగ్గిపోతుందనే ఉద్దేశంతో అశ్రద్ధ వహించొద్దని హెచ్చరిస్తున్నారు వైజాగ్ డాక్టర్లు.

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వనమనోహత్సవం

- 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పం
- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో కలెక్టర్

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమనోహత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోంద న్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడ మేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశిరచు కున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడు కోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్‌వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

## వియత్నాంలో వేగంగా బైకు నడుపుతూ గోడకు ఢీ

- ప్రమాదంలో ఆసిఫాబాద్ మెడికల్ విద్యార్థి మృతి
- విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వియత్నాంలోని కాన్ థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపుతప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు స్పందించారు. మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించే ప్రక్రియ వేగంగా జరగాలంటూ విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సిందూర్ వివరాలు

- పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం
- విదేశీ పృటన వివరాలను విదేశాంగ మంత్రికి సమర్పిస్తాం
- తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు

ఆపరేషన్ సిందూర్ పరిణామాలు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న తీరును ఖతార్, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఐటోపియాలోని ప్రతినిధులకు వివరించామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. తాము నాలుగు దేశాలు వెళ్లామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వారి నుంచి అపూర్వ స్పందన వచ్చిందని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని మాజీ ప్రధానమంత్రులు, డిప్యూటీ- స్పీకర్లను కలిసి వివరించామని తెలిపారు. తాము కలిసిన ప్రతి దగ్గర భారతదేశం ఎందుకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందనే విషయం గురించి వివరించామని అన్నారు. సామాన్యులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్రవాదుల స్థావరాలను ఎలా టార్గెట్ చేశామనేది వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రధానమంత్రి నరంద్రమోదీ, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సూచనమేరకు 7 పార్లమెంట్ బృందాలతో కూడిన ఎంపీలందరం 35 దేశాల్లో పర్యటించామని శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో భేటీ అవుతామని తెలిపారు. విదేశీ పర్యటన అంశాలను వివరిస్తామని చెప్పారు. ఏ దేశానికి వెళ్లినా పాకిస్థాన్ టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న అంశాన్ని చెబుతున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతిని మాత్రమే కోరుకుందని వివరించారు. ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ న్యూక్లియర్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేసేలా ప్రయత్నం చేస్తే దానికి భయపడేదిలేదని తాము చెప్పామని అన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా ఆయా దేశాలు ముందుకెళ్లాలని సూచించామని చెప్పారు. టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ఎండగట్టామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి ఆర్థిక సహాయం అందకుండా చూడాలని కోరాం, వారిచ్చే నిధుల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లే బృందాల్లో తప్పకుండా టీడీపీ తరపున వెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టెర్రరిజంపై భారత విధానం ఏంటో పలు దేశాల్లోని ప్రతినిధులకు వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వేలుగు) జూన్ 05 :**

రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. రుద్రూర్ మండలం రాణంపల్లి, సాలూర మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు



అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్ధమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా



వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని బోర్గం (పి) గ్రామంలో ఏర్పాటు చేసిన భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన చామకూర మహేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అలాగే, నిజామాబాద్ నగరంలోని శ్రావ్య గార్డెన్స్ లో జరిగిన సీఐ సురేష్ కుమార్ బావమరిది వివాహ శుభకార్యానికి హాజరై, నూతన దాంపత్యం ఆనందంగా సాగాలని కోరుకుంటూ తన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమారెడ్డి, ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు శ్యామ్ సన్, బోర్గం (పి) గ్రామ కాంగ్రెస్ నాయకులు, సుద్దులం గ్రామ నాయకులు దొడ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన నిబద్ధత - నిస్వార్ధత నలుగురికి స్ఫూర్తి ....!!

## - శభాష్ డ్రైవరన్న అంటూ సర్జనార్ ఐపీఎస్ ప్రశంసలు

**పినపాక (మన వెలుగు) జూన్ 05 :**



అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మహేష్ అమలాపురం డ్యూటీకి వెళ్లి వస్తున్న క్రమంలో బస్సులో ఓ వ్యక్తివి లక్ష రూపాయలు పడిపోతే దొరికిన డబ్బులను నిజాయితీతో నిస్వార్థంగా ఆర్టీసీ డిపోలో అధికారులకు అందించాడు మహేష్ 100 రూపా యలు దొరికితేనే ఇవ్వకుండా వెళ్లిపోయే ఈ రోజుల్లో మహేష్ నిజాయితీకి నిబద్ధతను గుర్తించిన ఆర్టీసీ అధికారులు రాష్ట్ర ఆర్టీసీ సేవా అవార్డును ప్రకటించి ఈరోజు హైదరాబాదులోని ఆర్టీసీ భవన్ లో ఆర్టీసీ చైర్మన్ సజ్జనర్ చేతుల మీదుగా మహేష్ కు అవార్డును అందజే శారు ఈ సందర్భంగా డ్రైవర్ మహేష్ ని పలువురు శభాష్ డ్రైవరన్న మహేష్ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.

# గిరిరాజ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**

నిజామాబాద్ ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో ప్రపంచప ర్యావరణదినోత్సవం ను పురస్కరించుకొని ఎన్.ఎస్.ఎస్. విభాగాల ఆధ్వర్యంలో మొక్కల ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమ అధ్యక్షులు మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. రంగరత్నం, ఎకడమిక్ కోఆర్డినేటర్ డా. గంగాధర్, డా. దండు స్వామి,డా. వినయ్ కుమార్,ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు డా.వెంకట రమణ,జి.సుధాకర్ రావు, జి.నాగజ్యోతి, టి.నరేష్, ఎమ్.దస్తప్ప, ఎస్. రజిత, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ ఏడాది నుండే తరగతుల నిర్వహణ





## - రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**

ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత (2025-2026) విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాలలో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. శాశ్వత భవనాలు సమకూరే వరకు అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనాల్లో ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదులు, నీటి వసతి, టాయిలెట్స్ వంటి కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నీచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చీటింగ్ కేసు నమోదు చేయాలి

- 420 చీటింగ్ కేసు నమోదు చేయాలని పిడిఎస్యూ
- ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 05 :**




నిజామాబాద్ నగర బైపాస్ లో శ్రీచైతన్య విద్యాసంస్థలు సి బి ఎస్ ఈ అనుమతులు లేకుండా బిల్డింగు ఫ్యాకల్టీ ఇతర సౌకర్యాలు లేకుండా తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ అడ్మిషన్స్ తీసుకున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై 420 చీటింగ్ కేసు నమోదు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఎటువంటి అనుమతులు స్కూలే లేకుండా వందల సంఖ్యలో ఇప్పటివరకు అడ్మిషన్లు తీసుకున్నారని , కొందరి రాజకీయ నాయకులు అండదండలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, వెంటనే చీటింగ్ కేసు నమోదు చేసి స్కూల్ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయలు విచ్చలవిడిగా విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారని కావున ఫీజులను నియంత్రించడానికి ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురా వాలని అన్నారు.విద్య హక్కు చట్టం కూడా జిల్లాలో ఎక్కడ కూడా అమలు చేయడం లేదని పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇచ్చే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులు మనోజ్, రవి, సురేష్ , పవన్ తదితదిరులు పాల్గొన్నారు.

# పోగుల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

## - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**

సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, గీత పనివారలసంఘం రాష్ట్రకార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో గురువారం కురవి మండలం రాజోలులో మృతి చెందారు.సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, బి అజయ్ సారధిరెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సిపిఐ కురవి మండలకార్యదర్శి కరణం రాజన్న, గీతపనివారలసంఘం జిల్లానాయకులు బండారి రమేష్, కత్తి వీరన్న, సిపిఐ పార్టీ నాయకులు బుడమవెంకన్న, కన్నెం వెంకన్న, పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, వరిపెల్లి వెంకన్న తదితరులు రాజోలు గ్రామంలో పోగుల శ్రీనివాస్ గౌడ్ మృతదేహం పై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# పీహెచ్సీ నోడల్ అధికారులకు నికుస్ట్ పై శిక్షణ





## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిఎంహెచ్ఓ రాజశ్రీ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని కుష్ఠ వ్యాధి నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో పీహెచ్సీ నోడల్ అధికారులందరికీ కుష్ఠ వ్యాధి గ్రస్తుల డిజిటలీకరణ నీకుష్ట పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని డిఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మరియు ఎయిడ్స్ అండ్ లెప్రసీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి. జాన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడు తూ జిల్లాలో లిప్రసిపై అవగాహన కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ , ఆశాలు ఏఎన్ఎంలు పర్యవేక్షణ అధికారులు వారి వారి గృహ సందర్శనలో నూతనంగా కుష్ఠ వ్యాధిగ్రస్తులని గుర్తించి వారికి చికిత్స అందించాలని ఈ సందర్భంగా నోడల్ అధికారులకు కోరారు అదేవిధంగా నూతనంగా గుర్తించిన కేసులన్నింటినీ నీకుష్ట 2.0 శిక్షణ ద్వారా పొందిన అవగాహనతో ప్రతి లెప్రసీ వ్యాధిగ్రస్తుల్ని డిజిటల్ ఈ కరణ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని లెప్రా సొసైటీ ద్వారా జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడ శిక్షణ పొందిన వారు పీహెచ్ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని పీహెచ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా , రాష్ట్రము మరియు దేశంలో 2027 సంవత్సరానికల్లా లెప్రసీ కేసులు నూతనంగా ఒకటి కూడా నమోదు కాకుండా కుష్ఠ రహిత భారత దేశంగా మార్చడమే మన అందరి లక్ష్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# హాస్టల్ వార్డెన్ స్వామిని విధుల నుంచి తొలగించండి

## -బీజన్నారపు రాజేశ్వర్ పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**




ప్రగతిశిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీ ప్రభుత్వ బీసీ (సి)సంక్షేమ హాస్టల్ వార్డెన్ స్వామిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ జిల్లా బిసి సంక్షేమ అధికారీ కార్యాలయంలో ఏ ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతున్న గతంలో బోధన్ స్వామి బీసీ హాస్టల్ వార్డెన్ గా పనిచేసిన సందర్భం లో ఆయన నిర్లక్ష్య మూలంగా ఒక విద్యార్థి నిండు ప్రాణం బలైందని తోటి విద్యార్థులు జైళ్ల పాలయ్యారని జిల్లాలనే విద్యార్థి మరణం సంచలనం సృష్టించిందని ఇట్టి ఘటనపై అధికారులు వార్డెన్ ని సస్పెండ్ చేసి విచారణకు సిద్ధపడగా ఆ విచారణ నేటికీ పూర్తికాకుండానే వెంటనే ఆ వార్డెన్ పైరవి చేసి నిజామాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లో పోస్టింగ్ తెచ్చుకున్నాడని వారు మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలు నాశనమైన పరవాలేదు కానీ బీసీ సంక్షేమ అధికారులు పోస్టింగ్ లో ఇవ్వడం ఏంటి అని వారు ప్రశ్నించాడు.విచారణ వేగవంతం చేసి ఆయనని విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని పిడిఎస్ యు డిమాండ్ చేస్తుందన్నారు,అలాగే విద్యార్థుల పర్యవేక్షణ సక్రమంగా ఉండడం లేదని గతంలో కూడా ఫిర్యాదు చేసిన అధికా రులు పట్టించుకోకపోవడం ఏమాత్రం సరైనది కాదన్నారు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,రవి,సురేష్,పవన్ పాల్గొన్నారు.

# రసూల్ పుర ఫ్లైఓవర్ కు భూసేకరణ పూర్తి చేయండి:

## కమీషనర్ ఆర్ వి కర్ణన్

రసూల్ పుర ఫ్లైఓవర్ నిర్మాణానికి భూసేకరణ త్వరితగతిప పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనుల నేపథ్యంలో గురువారం కమిషనర్ సికింద్రాబాద్ జోన్ లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న బస్ స్టాప్‌లను పరిశీలించారు. రైల్వే సరిహద్దు నుండి 24 మీటర్ల వరకు భూమి అవసరం ఉందని అధికారులు కమిషనర్‌కు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

## - ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ కార్యదర్శి రఘురాం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి అశోక్ వినతిపత్రం అందజేయడం జరిగింది. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు మంచినీటి సౌకర్యం, యూనిఫామ్స్, విద్యార్థులకు సరిపడా బాల,బాలికలకు బాత్రూమ్స్, క్లాస్ రూమ్ లో ఫ్యాన్, స్థితుల వ్యవస్థలో ఉన్నటువంటి పాఠశాలకు నూతన భవనం నిర్మించి అదే విధంగా మరమ్మత్తులు చేయించాలని కోరడం జరిగింది. సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్,నాయకులు మహేష్ పాల్గొన్నారు.

# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

**ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఛైర్మన్ మరియు ఎం డీ. ఎన్.బలరామ్**

ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్స్ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు,



ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు.

పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) శ్రీ ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# పెద్ద మొత్తంలో అల్ఫాజోలం టాబ్లెట్స్ పట్టివేత..

**1.80 లక్షల టాబ్లెట్స్ స్వాధీనం.**

**మీడియా ముందు టాబ్లెట్స్ తో పాటు ఇద్దరు నిందితులను ప్రవేశపెట్టిన ఎక్సైజ్ అధికారులు.**

నిషేధిత అల్ఫాజోలం టాబ్లెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ఉత్తరప్రదేశ్ కాన్పూర్ నుంచి తెప్పించి చాలామందికి ఎక్కువ ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని ప్రో హిబిషన్ అండ్ ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి పేర్కొన్నారు.

ఎక్సైజ్ భవన్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఇద్దరు నిందితులతో పాటు ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నటువంటి ఆల్ఫాజోలం టాబ్లెట్లను మీడియా ముందు ప్రదర్శించారు.

కల్తీకల్లుకు, మత్తు రావడానికి వినియోగించేటువంటి అల్ఫా జోలం టాబ్లెట్లను ప్రభుత్వం గతంలో నిషేధించింది ఈ మేరకు కొందరు వ్యక్తులు ఇలాంటి అనుమతులు లేకుండా



ట్యాబ్లెట్లను వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించి రూపాయలు నాలుగు రూపాయలకు ఒక టాబ్లెట్ విలువ ఉన్నటువంటి టాబ్లెట్ను పది రూపాయల నుంచి 20 రూపాయలకు ఎలాంటి మందుల చిట్టి లేకుండా అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకున్నట్లు ఖురేషి వెల్లడించారు.

రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం సుభాష్ చంద్ ర్

ఇద్దరు ఎస్ఐలు డ్రగ్ కంట్రోల్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ డ్రగ్ ఇన్స్పెక్టర్లు అనిల్ రెడ్డి గోవింద సింగర్ తో పాటు ఎస్టిఎఫ్ నుంచి సిహెచ్ నాగరాజు, రవి శ్రీనివాస్, సందీప్ రెడ్డి,కిషన్ ఫారుకి,సిబ్బంది కలిసి హయత్ నగర్ లోని ఆటో నగర్ లో డ్రగ్స్ ఉత్తరప్రదేశ్ నుంచి కొరియర్లో రావడంతో వీరందరూ కలిసి మూకదమ్మడిగా దాడి చేసి టాబ్లెట్లను రికవర్ చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

హైదరాబాద్ కు చెందిన పువ్వాడ లక్ష్మణ్ అన్న కేతుపల్లి మునిశేఖర్ పొద్దుటూరుకు చెందినటువంటి ఇద్దరు వ్యక్తులను టాబ్లెట్లతో పాటు మూడు డిపార్ట్మెంట్లు కలిసి అరెస్ట్ చేశారు.

నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు 1,80,000 టాబ్లెట్లు విలువ సుమారు రూ. ఆరు లక్షల 48 వేల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

మీడియా సమావేశంలో అడిషనల్ కమిషనర్ గురించి తో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ సరూర్నగర్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఉజ్వల రెడ్డి రంగారెడ్డి ఏఎస్ జీవన్ కిరణ్ తో పాటు ఇతర సిబ్బంది ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఇప్పటికే హైదరాబాద్ డ్రగ్స్ గంజాయితో అల్లాడుతున్న క్రమంలో కొత్తగా ఉత్తరప్రదేశ్ నుంచి నిషేజిత అల్ఫా జోలం టాబ్లెట్లను తీసుకురావడం పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తామని జాయింట్ కమిషనర్ గురించి మీడియా ముందు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి...... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**బడిబాట కార్యక్రమం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.

బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థలో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు




చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 10,186 మంది నిరక్షరాస్యులను ఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు. 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వస్తువులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు.

స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జెడ్ పి సి ఓ. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జి సి డి వో కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలి.

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.

గురువారం రోజున పెద్దపల్లి అమర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓ ల వర్క్ షాప్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని , కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు



హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ లు అందరూ కూడా వృత్యంత్ర శిక్షణ పొంది ఉన్నారని ,కావున బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రతి విద్యార్థి యొక్క బోధన సామర్థ్యాలను పెంచాలని గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ అంత్య పరీక్షలో 69% అచీవ్మెంట్ పొందడం జరిగిందని, ఈసారి విద్యార్థులు ధారాళంగా చదవడంలో అర్థం చేసుకొని రాయడంలో మరియు గణిత సామర్థ్యాలను చాలా చక్కగా చేయడంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈఓ లు ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశాలలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 85% అచీవ్మెంట్ ప్లానింగ్ చేసుకోవాలని దీనికి అన్ని విధాలుగా జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతినెల సందర్శించిన పాఠశాలలో సమీక్షలు నిర్వహించి ఎక్కడైతే సామర్థ్యాలు పెంచాలో అక్కడ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏ.ఎం.ఓ. పి.ఎం షేక్ ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిని మరింత బాధ్యతగా భావించాలి

**- విధినిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలి**

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :** పోలీస్ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగి తనకు లభించిన పదోన్నతిని, తన భుజాలపై మరింతగా పెరిగిన బాధ్యతగా భావించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏఎస్ఐ నుండి ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సూరయ్య, విజయరాజు లకు ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఎస్ఐ పట్టిలను స్వయంగా ధరింపచేసి అభినందించారు విధినిర్వహణలో అంకితభావంతో, క్రమశిక్షణతో అందించిన సేవలకు దక్కిన గుర్తింపుగా, గౌరవంగా పదోన్నతిని భావించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మరింత చేరువగా ఉంటూ బాధ్యతలు నిర్వ హించాలని, సేవలు అందించాలని వారికి సూచించారుత మకు ఎస్ఐ గా పదోన్నతి లభించడం పట్ల, ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చేతులమీదుగా పదోన్నతి అందుకోవడం పట్ల ఎస్ఐ లు సూరయ్య, విజయరాజు ఆనందం వ్యక్తం చేశారు.

# పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 83వ జన్మదినోత్సవ వేడుకలు




**- కోటగిరి బాల గంగాధర్, కంకణాల రాజేశ్వర్ మీడియా సమావేశంలో వెల్లడి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 05 :** కర్ణాటక రాష్ట్రం మైసూర్ కు చెందిన ఆధ్యాత్మిక గురువు, అవధూత దత్త పీఠం వ్యవస్థాపకులు, నిర్వాహకులు, అవధూత దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 83వ నిర్జల ఏకాదశి జన్మదినోత్సవ వేడుకల్ని స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర తేది:06-0 6-2025 శుక్రవారం రోజున నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రక్కనే గల శ్రీ గురుదత్త ఆశ్రమం ఎడపల్లిలో ఆశ్రమ వ్యవస్థాపకు లు, ధర్మ ప్రచారకులు నాగ సాధు కైవల్య దత్తానందగిరి స్వామీజీ శారదా మాతాజీ పుణ్య దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు దత్త సేవకుడు కోటగిరి బాల గంగాధర్, దత్త ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్ గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కోటగిరి బాలగంగాధర్, కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... ఓంకార్ ఆశ్రమం సిర్గాపూర్ కు చెందిన నాగసాధు గజానందగిరి, సంస్థాన్ నారాయణపురం కు చెందిన శంకరానంద స్వామీజీ, గోరి కొత్తపల్లికి చెందిన కృష్ణానందగిరి స్వామి, కనకాపూర్ కు చెందిన సత్యానంద ఆశ్రమం బాలానందగిరి స్వామి, దుర్గా, సేవాలాల్ పూజారి రమావత్ లాలు ఆత్మీయ అతిథులుగా విచ్చేస్తున్నారని అన్నారు. తదనంతరం ఉదయం 6 గంటలకు మహాగణపతి హోమం, ఉదయం 8:30 నిమిషాలకు పూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి పాదుకలకు పాదుకాపూజ, మహాత్ముల ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, నిరుపేద మహిళలకు ఆశ్రమ సేవకులకు 170 చీరలు పంపిణీ చేయబడును. ఆత్మీయ అతిథులకు ఆత్మీయ సత్కారం ఉంటుంది. మహా అన్నదాన సత్రం గలదు. కావున ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని వివిధ ఆలయ, ఆశ్రమ నిర్వాహకులు, దత్త బంధువులు, సేవకులు, సమస్త భక్త జనావళి ఇట్టి మహత్తర కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోటగిరి బాల గంగాధర్, కంకణాల రాజేశ్వర్ కోరారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్ ను స్థానిక నాయకులతో, ఆసుపత్రి అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రి కి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సహంతోని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ను ప్రారంభించుకోవడం జరిగింది..

# చైనీస్ దోశ లాంటిది ఆధునిక ప్రేమ!



"మీరు ఎవరితోనైనా జీవితాంతం బతకాలనుకుంటే.. వారితో మళ్లీ మళ్లీ ప్రేమలో పడాలి" అంటూ 'మెట్రో ఇన్ దినో' ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసింది బాలీవుడ్ నాయిక సారా అలీఖాన్. ఆమె, ఆదిత్య రాయ్ కపూర్ జంటగా నటించిన చిత్రమిది. అనురాగ్ బసు దర్శకత్వం వహించారు. ఈ సినిమా వచ్చే నెల 4న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమంలో భాగంగా ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "ప్రేమ అందరూ అనుకున్నంత సులభం కాదు. ఇందులో చాలా కోణాలుంటాయి. ఇప్పుడు వీటన్నింటినీ 'మెట్రో ఇన్ దినో' తెరపై చూపించబోతుంద"నే వ్యాఖ్యను జోడించింది. నాలుగు జంటల మధ్య సంబంధాల్ని చూపిస్తూ ఆసక్తికరంగా సాగుతోందీ ట్రైలర్. ఇందులో 'ఆధునిక ప్రేమ చాలా గందరగోళంగా ఉంటుంది. ఇది చైనీస్ షెజ్‌వాన్ మసాల దోశ లాంటిది' అనే సంభాషణలు సినీప్రియుల్ని ఆకట్టుకుంటున్నాయి. అనుపమ్ ఖేర్, నీనా గుప్తా, అలీ ఫజల్, ఫాతిమా సనా షేక్ తదితరులు నటించిన ఈ చిత్రాన్ని టీ సిరీస్ నిర్మించింది.



# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

## విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం

ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త.పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.



# ఏఆర్ రెహమాన్‌కు సింగపూర్ అధ్యక్షుడి ప్రశంసలు

స్థానిక సింగపూర్ సంగీత కళాకారులతో కలిసి పనిచేసినందుకు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌ను సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం ప్రశంసించారు. రెహమాన్ దర్శకత్వం వహించిన మల్టీ-సెన్సరీ వర్చువల్ రియాలిటీ చిత్రం 'లే మస్క్'ను గత నెలలో సింగపూర్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా దానికి సంబంధించిన ఫొటోలను తాజాగా సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు రెహమాన్. "ప్రెసిడెంట్ ధర్మన్‌ను కలవడం గౌరవంగా ఉంది. భాషతో సంబంధం లేకుండా సరిహద్దులు దాటి సింగపూర్ కళాకారులతో మరోసారి కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా. 'లే మస్క్' ప్రీమియర్‌లో మీరందరూ చూపిన ప్రేమకు ధన్యవాదాలు" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.



# అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి.దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

# సంక్రాంతికి పెరుగుతోన్న పోటీ.. బెర్త్ ఫిక్స్ చేసుకున్న మరో స్టార్ హీరో

సంక్రాంతి పండుగకు టాలీవుడ్‌లో ఫుల్ క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. పండుగ సమయంలో ప్రేక్షకులకు వినోదాన్ని అందించి.. వసూళ్లు రాబట్టాలని సినీ హీరోలు, దర్శక - నిర్మాతలు భావిస్తుంటారు. ఈక్రమంలో కేవలం సంక్రాంతి రోజుల్లోనే చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంటాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలోఉంచుకొనే ఆరు నెలల తర్వాత రానున్న పండుగకు ఇప్పటినుంచే స్టార్, యువ హీరోలు సన్నద్ధమవుతున్నారు. సినిమా చిత్రీకరణ దశలో ఉండగానే రిలీజ్ సమయాన్ని ప్రకటించేసి పండక్కి పోటీ పెంచేశారు. ఇంతకీ ఆ సమయంలో రానున్న సినిమాలు ఏమిటంటే..:

**చిరంజీవి-అనిల్ రావిపూడి మూవీ:**

అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఒక క్రేజీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. మెగా 157గా ఇది ప్రచారంలో ఉంది. నయనతార కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో) కనిపించనున్నారు. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తోన్న విషయం తెలిసిందే.

**నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు':**

'అనగనగా ఒక రాజు' తో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మారి తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని టీమ్ ఇటీవల ప్రకటించింది. ఆద్యంతం వినోదంతో నిండిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. మిక్కీ జె మేయర్ స్వరాలు అందిస్తున్నారు.


**రవితేజ 76:**

హీరో రవితేజ కథానాయకుడిగా కొత్త సినిమా పట్టాలెక్కింది. రవితేజ 76 వ ప్రాజెక్ట్‌గా ఇది ముస్తాబు కానుంది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఇది రూపొందనుంది. సుధాకర్ చెరుకూరి నిర్మాత. గురువారం ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ తాజాగా ఒక ఆసక్తికర పోస్టర్ షేర్ చేసింది. జనవరిలో పండుగ కానుకగా తమ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు చెప్పింది. ఇలా, వరుస హీరోల చిత్రాలతో రానున్న పండుగకి బాక్సాఫీస్ వద్ద పోటీ భారీ స్థాయిలోనే నెలకొంటుందని సినీప్రియులు భావిస్తున్నారు.

# లోకేశ్ కనగరాజ్‌తో అమీర్ చిత్రం ధృవీకరించిన బాలీవుడ్ స్టార్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమీర్ కుండబద్దలు కొట్టాడు. అమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు- గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ- ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు- అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






# రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి ఆన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ



రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.